వాయిస్ టుడే
హైదరాబాద్
శనివారం, 3 ఆగస్టు 2024

# జటాయు కాస్మోటిక్ వారి ఆధ్వర్యంలో మహిళా బ్యూటిషన్ ట్రైనింగ్ ప్రోగ్రామ్




మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ప్రతినిధి ఆగస్టు 2 2024 (వాయిస్ టుడే) : మంచిర్యాల్ జిల్లా బెల్లంపల్లి పట్టణంలో మహిళా బ్యూటిషన్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ బెల్లంపల్లి బాలాజీ ఏసీ ఫంక్షన్ హాల్ లో జటాయు కాస్మోటిక్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ బెల్లంపల్లి వారి ఆధ్వర్యంలో మంచిర్యాల్ ఆసిఫాబాద్ అదిలాబాద్ పెద్దపెల్లి జిల్లాల బ్యూటిషన్స్ తో మొట్టమొదటిసారిగా ఇంటర్నేషనల్ బ్యూటీ ట్రైనర్ తో వన్డే బ్యూటీషియన్ వర్క్ షాప్ నిర్వహించడం జరిగింది ఈ ట్రైనింగ్ ప్రోగ్రాంలో 150 మంది మహిళా బ్యూటీషియన్స్ పాల్గొనడం జరిగింది ఈ బ్యూటిషన్ కార్యక్రమంలో బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ కార్యక్రమాన్ని ప్రారంభించినారు.బెల్లంపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ జక్కుల శ్వేత – శ్రీధర్ ,కాంగ్రెస్ పార్టీ బెల్లంపల్లి పట్టణ అధ్యక్షులు ముచ్చర్ల మల్లయ్య, బండి ప్రభాకర్ ముని ముందా రమేష్ ,బండి రాము– రజిత(మేనేజింగ్ డైరెక్టర్) బండి లక్ష్మణ్ – మమత, (బ్యూటిషన్ ట్రైనర్) వాణి రావు ( జటాయు కంపెనీ మేనేజర్) ఉమా ప్రసాద్, ఎగ్జిక్యూటివ్స్ పాల్గొన్నారు. శాసనసభ్యులు గడ్డం వినోద్ మాట్లాడుతూ బెల్లంపల్లి పట్టణంలో నాలుగు జిల్లాల బ్యూటిషన్ మహిళలతో తొలిసారిగా బెల్లంపల్లిలో నిర్వహించడం బెల్లంపల్లి కి గర్వకారణమని జటాయు కాస్మోటిక్ ప్రైవేట్ లిమిటెడ్ ఆర్గానిక్ ప్రొడక్ట్స్ బెల్లంపల్లి నుండి ఎగుమతి చేయడమనేది యువతకి ఎంతో ఆదర్శప్రాయమని సహజ ఉత్పత్తులు వాడడం ద్వారా ఎలాంటి రుగ్మతలు రావని తెలియపరిచారు.ఇంటర్నేషనల్ బ్యూటీ ట్రైనర్ వన్డే వర్క్ షాప్ ను నిర్వహించి మహిళలు ఎంతోమంది బ్యూటిషన్ ప్రొఫెషనల్ గా ఎంచుకొని జాతీయ అంతర్జాతీయ స్థాయిలలో ఎదుగుతున్నారని దానికి కావాల్సిన మెలకువలు ఈరోజు వచ్చినటువంటి బ్యూటీషియన్స్ వివరించడం జరిగింది.



## మూడు దశాబ్దాల కల నిజమైన వేళ: బిజేపి

వాయిస్ టుడే, కాజీపేట: ఎస్సీ వర్గీకరణ అంశం సుప్రీంకోర్టులో తీర్పు అనుకూలంగా వెలువడిన సందర్భంగా ఏబిసిడి వర్గీకరణలో ముఖ్య భూమిక పోషించిన భారత ప్రధాని నరేంద్ర మోడీ కి కృతజ్ఞతగా బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి గడ్డం మహేందర్ ఆధ్వర్యంలో మడికొండ చౌరస్తాలో టపాకులు కాల్చి మోడీ చిత్రపటానికి పాలభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా 46వ డివిజన్ అధ్యక్షులు గడ్డం కిరణ్, బిజెపి జిల్లా నాయకులు పొనగోటి వెంకట్ రావు,బిజెపి 64 వ డివిజన్ అధ్యక్షులు దువ్వ నవీన్, 45వ డివిజన్ అధ్యక్షులు చెన్నబోయిన శివకుమార్, బిజెపి నాయకులు చట్ల అజయ్, మాచర్ల రంజిత్, పండుగ రాజ్ కుమార్, బుర్ర నరేష్, దుప్పెల్లి అరవింద్, దార ధనుంజయ్, మరియు బిజెపి ఎస్సీ మోర్చా నాయకులు ఎలగొండ శివ, బైరపాక వెంకటేష్, గడ్డం శ్యామ్, గడ్డం కుమార్, గడ్డం కిరణ్, బరిగల పినొకర్, కనకం రాజ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కమిషనర్ కి వినతి పత్రం అందజేసిన కూరగాయల వ్యాపారులు



మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ప్రతినిధి ఆగస్టు 2 2024 (వాయిస్ టుడే) : కూరగాయల మార్కెట్‌లో షాప్ లు కేటాయించాలని కొంతమంది వ్యాపారులు బెల్లంపల్లి కమిషనర్ కు వినతిపత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ గత 40 సంవత్సరాల నుండి కూరగాయల మార్కెట్లో జీవన ఉపాధి సాగిస్తున్నాము. మా షాపులను గత టిఆర్ఎస్ ప్రభుత్వంలో కాంప్లెక్స్ కట్టి ఇస్తామని మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య, మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ చైర్మన్ మా షాపుల నెంబర్లు వేసి షాపులను తీయిచడం జరిగింది. ఇప్పుడు మా షాపులు మాకు ఇవ్వకుండా కూరగాయల మార్కెట్ లో లోపలా నిర్వహిస్తున్నా దుకాణా దారులకు మికు బయట నిర్మించిన శెట్టర్లు ఇప్పిస్తామనీ అనార్హులకు కూడా ఇచ్చేలా స్థానిక నాయకులు వారి దగ్గరి నుంచీ డబ్బులు తీసుకొని మాకు అన్యాయం చేస్తున్నారు. కావున మున్సిపల్ కమీషనర్ దిని పై సమ్రగ విచారణ చేసిన తరువాత మార్కెట్ ఓపెన్ చేయవలసింది గా కోరుతున్నాము. జిల్లా కలెక్టర్ స్థానిక ఎమ్మెల్యే విచారణ చేయించి మా షాపులే మా జీవనోపాధి మా షాపులు మాకు రాకుంటే కూరగాయల మార్కెట్ ముందు అమరణ నిరాహార దీక్ష చేస్తామని హెచ్చరించారు.

## రైతులకు త్వరితగతిన విద్యుత్తు కనెక్షన్లు

జనగామ అర్బన్: రైతులకు త్వరితగతిన విద్యుత్ కనెక్షన్లు మంజూరు చేస్తున్నామని జనగామ సర్కిల్ ఎస్ఈ టి.వేణుమాధవ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. గతేడాది 992, ఈ ఏడాది 1,031 విద్యుత్ సర్వీస్‌లను మంజూరు చేసినట్లు చెప్పారు. దరఖాస్తు ఎక్కడ పెండింగ్‌లో ఉంది?.. అనే వివరాలు అగ్రికల్చర్ పోర్టల్‌లో చూసుకునే వెసులుబాటు ఉందని పేర్కొన్నారు. విద్యుత్ అధికారులు రైతులకు మరింత చేరువయ్యేందుకే 'పొలం బాట' కార్యక్రమాన్ని చేపట్టామని వివరించారు.

## ఉమ్మడి జిల్లాకు మరో రెండు వైద్య కళాశాలలు

### అందుబాటులోకి రానున్న 100 ఎంబీబీఎస్ సీట్లు

పాలమూరు: ఉమ్మడి పాలమూరు జిల్లాలోని మారుమూల ప్రాంతాలకు చెందిన ప్రజలు ప్రభుత్వ వైద్యం కోసం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని జనరల్ ఆసుపత్రికి వచ్చేవారు. వారి జిల్లాలో సరైన వైద్య సేవలు, వసతులు ఉండేవి కావు. ఇప్పుడు రెండు జిల్లాలకు వైద్య కళాశాలలు మంజూరు కావడంతో అక్కడి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి రానున్నాయి. ఇప్పటికే మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, వనపర్తి జిల్లాల్లో ప్రభుత్వ వైద్య కళాశాలలు ఉన్నాయి. తాజాగా జోగులాంబ గద్వాల, నారాయణపేట జిల్లాలకు 2024 ఏడాదికి సంబంధించి వైద్య కళాశాలలను ఎన్ఎంసీ (నేషనల్ మెడికల్ కౌన్సిల్) మంజూరు చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా 8 కళాశాలలు దరఖాస్తులు చేసుకోగా అందులో నాలుగు కళాశాలలకు మాత్రమే అనుమతి ఇవ్వగా అందులో రెండు కళాశాలలు మన ఉమ్మడి జిల్లాకు చెందినవే ఉండటం విశేషం. రెండు కళాశాలల్లో 50 సీట్ల చొప్పున ఈ ఏడాది 100 ఎంబీబీఎస్ సీట్లను కేటాయించారు.

**నారాయణపేటకు మొదటి స్థానం..**

రాష్ట్రం నుంచి నూతన వైద్య కళాశాలల కోసం ఆయా కళాశాలలు తమ నివేదికలను ఎన్ఎంసీకి సమర్పించారు. ఉత్తమ నివేదికగా నారాయణపేట వైద్య కళాశాల నిలిచింది. గత ఆరు నెలల నుంచి మహబూబ్‌నగర్ ప్రభుత్వ వైద్య కళాశాలలో ఆర్థో ఆచార్యుడిగా పని చేస్తున్న డా.రాంకిషన్ తన అనుభవాన్ని జోడించి ఆసుపత్రి భవనంతో పాటు, జిల్లాసుపత్రిలో అనేక రకాల మార్పులు చేశారు. మొదట్లో రెండు సార్లు ఎన్ఎంసీకి ఈ కళాశాలకు చెందిన నివేదికలను పంపించినా వాటిని తిరస్కరించారు. ఆయన బాధ్యతలు చేపట్టిన తర్వాత జిల్లాసుపత్రిలో 100 పడకలు ఉంటే వాటిని 250 పడకలకు పెంచేశారు. జిల్లాసుపత్రిని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిగా మార్చేశారు. నారాయణపేట పట్టణంలో బాపూజీ నగర్‌లో ఉన్న పట్టణ ఆరోగ్య కేంద్రాన్ని అర్బన్ హెల్త్ శిక్షణ కేంద్రంగా మార్చారు. దామరగిద్దలో ఉన్న పీహెచ్‌సీని గ్రామీణ ఆరోగ్య శిక్షణ కేంద్రంగా మార్చారు. ఎంబీబీఎస్ విద్యార్థులకు ఉపయోగపడేలా వీటిని అనుబంధంగా అందుబాటులోకి తీసుకువచ్చారు. ప్రస్తుతం జనరల్ ఆసుపత్రిలో ఉన్న విభాగాలకు అదనంగా మరికొన్ని కొత్త విభాగాలను ఏర్పాటు చేశారు. ప్రస్తుతం 21 విభాగాలు ఉన్నాయి. వాటిని పర్యవేక్షణ చేయడానికి 62 మంది వైద్యులు జిల్లాకు రానున్నారు. ఆరు నెలల నుంచి కళాశాల పనులపై దృష్టి సారించి వాటిని పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటున్నట్లు ప్రిన్సిపల్ డా.రాంకిషన్ 'న్యూస్‌టుడే'కు వివరించారు. అంతర్జాలం ద్వారానే ఎన్ఎంసీ వారికి కళాశాలలో విద్యార్థులకు కల్పించే సదుపాయాలు, బోధన ఆసుపత్రులు తదితర వాటి గురించి పూర్తి వివరాలను వివరించి, నివేదికలు అందించామని తెలిపారు.

**220 పడకలతో ఆసుపత్రి..**

గద్వాల జిల్లాసుపత్రిలో 140 పడకలు మాత్రమే ఉండేవి. వాటిని 220 పడకలకు పెంచేసి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిగా మార్చారు. 54 మంది బోధన సిబ్బంది ఇక్కడ పని చేయనున్నారు. కొత్త భవనం కూడా పూర్తి అయ్యింది. విద్యార్థులు ఎప్పుడు వచ్చినా వారందరికీ తరగతులను నిర్వహించడానికి సిద్ధంగా ఉన్నట్లు ఆ వైద్య కళాశాల ప్రిన్సిపల్ డా.పార్వతి వివరించారు.



## ఘనంగా వివాహదినోత్సవ వేడుకలు

వాయిస్ టుడే, వరంగల్ జిల్లా: రాష్ట్ర ఆయిల్ ఫెడరేషన్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి వివాహదినోత్సవ వేడుకలు శుక్రవారం అభిమానులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. వివాహదినోత్సవం సందర్భంగా రాఘవరెడ్డి దంపతులు భద్రకాళి దేవాలయం వెళ్లి ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో రాఘవరెడ్డి దంపతులకు ఘనస్వాగతం పలికారు. అనంతరం ఆలయపూజారులు పూర్ణకుంభంతో రాఘవరెడ్డి దంపతులను ఆహ్వానించి అమ్మవారి తీర్థప్రసాదాలను అందజేశారు. అనంతరం రాఘవరెడ్డి స్వగృహంలో ఆయన అభిమానులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు భారీగాచేరుకొని రాఘవరెడ్డి దంపతులకు శుభాకాంక్షలు తెలియజేశారు. కాంగ్రెస్ నాయకుడు, జంగా ముఖ్య అనుచరుడు సందెల విజయ్ ఆధ్వర్యంలో రాఘవరెడ్డి దంపతులను గజమాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జగదీష్ రెడ్డి, బండి శివరాజ్, కోటి, కుమార్ యాదవ్, సద్దాం, తొట్ల రాజు యాదవ్, మధుకర్, చింటూ, చిన్న, అశోక్, శంకర్, జంగా అభిమానులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు భారీఎత్తున పాల్గొన్నారు.


## 'ఒక వర్గానికి మద్దతు తెలపడం సరికాదు'



జనగామ: ఎస్సీ వర్గీకరణ అంశంపై దేశ అత్యున్నత న్యాయస్థానం తీర్పు నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఒక పక్షానికి మద్దతుగా నిలవడం, అనుకూలత ప్రకటించడం సరికాదని మాలమహాసభ తెలంగాణ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు, రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి తాటి కుమార్ అన్నారు. మాలమహాసభ నాయకులతో కలిసి శుక్రవారం జనగామలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సుప్రీం తీర్పును రాష్ట్రంలో ప్రథమంగా తామే అమలు చేసేందుకు అవసరమైతే ఆర్డినెన్స్ తెస్తానని ప్రకటించడం ఆశ్చర్యంగా ఉందన్నారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మాల వర్గానికి చెందిన పార్టీ ఎమ్మెల్యేలను పక్కనబెట్టి ప్రకటించడం తమ వర్గ ప్రజాప్రతినిధులను అవమానించినట్లుగా భావిస్తున్నామన్నారు. రాజ్యాంగం ప్రకారం ఎస్సీలకు 15 శాతం రిజర్వేషన్ కేటాయింపు ఉందని, కేవలం మాలలే దౌర్జన్యం చేసి అధికంగా వినియోగించుకున్నారన్న రీతిలో వివిధ రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, ప్రభుత్వాధి నేతలు ఆరోపణలు, విమర్శలు చేయడాన్ని ఖండిస్తున్నామన్నారు. మందకృష్ణ మాదిగ భాజపాకు మద్దతు ప్రకటిస్తే మాలలు కాంగ్రెస్‌కు బాసటగా నిలిచిన విషయాన్ని మరిచిపోవద్దని తెలిపారు. సమావేశంలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేకల శంకరయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి కుడుదుల యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.



## పంటలకు నీళ్లు.. ఆనంద లోగిళ్లు



నల్గొండ, నాగార్జునసాగర్: 'ఎడమ కాల్వతో పాటూ లోలెవల్ కెనాల్, ఏఎమ్మార్పీకి పూర్తి సామర్థ్యంతో నీటిని విడుదల చేస్తున్నాం.. మేజర్లు, మైనర్లకూ నీటిని విడుదల చేసి ప్రాధాన్య క్రమంలో కాల్వలకు అనుసంధానంగా ఉన్న అన్ని చెరువులనూ నింపుతాం.. తద్వారా ఉమ్మడి జిల్లా ప్రజలకు తాగునీటికి, సాగునీటికి ఎలాంటి ఇబ్బందులుండవు.'.

సాగర్ ప్రాజెక్టు నీటిమట్టం క్రమంగా పెరుగుతుండటంతో ఎడమ కాల్వకు రెండేళ్ల తర్వాత సాగుకు ప్రభుత్వం నీటిని విడుదల చేసింది. దీంతో ఆయకట్టు రైతుల్లో హర్షం వ్యక్తమవుతోంది. ప్రాధాన్య క్రమంలో చెరువులను నింపడంతో పాటూ ఏఎమ్మార్పీ ప్రాజెక్టుకూ పూర్తి స్థాయిలో నీటిని విడుదల చేస్తామని మంత్రులు ఉత్తమ్, కోమటిరెడ్డి ప్రకటించడంతో.. ఈ సీజన్‌లో వరి సాగు గణనీయంగా పెరగనుంది. ఇప్పటికే ఆయకట్టులోని 3.5 లక్షల ఎకరాలు, ఏఎమ్మార్పీ కింద ఉన్న 2.5 లక్షల ఎకరాల్లో నామమాత్రంగానే వరి సాగవుతోంది. తాజా పరిణామాలతో ఈ ఏడాది వానాకాలంతో పాటూ యాసంగికీ ఢోకా ఉండదన్న అభిప్రాయం రైతుల్లో వ్యక్తమవుతోంది. గతేడాది సాగర్‌లోకి నీళ్లు రాకపోవడంతో సాగునీటికి, తాగునీటికి కటకటలాడిన పరిస్థితి నెలకొంది. బత్తాయి, నిమ్మ తోటలతో పాటూ పంటలను కాపాడుకోవడానికి రైతులు విపరీతంగా బోర్లు తవ్వించారు. దీంతో గతంలో ఎన్నడూ లేనంతగా భూగర్భజలాలు పాతాళంలోకి పడిపోయాయి.

**ఇప్పటి వరకు సాగైంది 43 శాతమే..**

వర్షాభావ పరిస్థితులకు తోడు, ప్రాజెక్టుల్లో నీళ్లు లేకపోవడంతో వానాకాలం సీజన్ రెండు నెలలు గడిచినా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పంటల సాగు సగటు 43 శాతం నమోదైంది. అతి తక్కువగా సూర్యాపేట జిల్లాలో కేవలం 21.98 శాతం విస్తీర్ణంలో మాత్రమే పంటలను సాగు చేశారు. నల్గొండ, సూర్యాపేట, యాదాద్రి జిల్లాల్లో కలిపి పత్తి సాధారణ విస్తీర్ణం 9.19 లక్షల ఎకరాలు కాగా.. జులై 31 నాటికి 5.70 లక్షల ఎకరాల్లో సాగైంది. వరి సాగు విస్తీర్ణం సైతం గణనీయంగా తగ్గింది. మూడు జిల్లాల్లో ఈ సీజన్‌లో 11.01 లక్షల ఎకరాల్లో వరిని సాగు చేస్తారని అధికారులు అంచనా వేయగా.. ఇప్పటి వరకు కేవలం 2.31 లక్షల ఎకరాల్లో మాత్రమే అన్నదాతలు నాట్లు వేశారు. ప్రాజెక్టులోకి వరదనీరు గణనీయంగా వచ్చి చేరుతుండటంతో ఈ నెలాఖరులోపు మరో ఆరు లక్షలకు పైగా ఎకరాల్లో రైతులు నాట్లు వేయనున్నారు.

## పంచాయతీ కార్యదర్శి ఏఎన్ఎంలను సన్మానించిన మాజీ సర్పంచ్ వేముల కృష్ణ



మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ప్రతినిధి ఆగస్టు 2 2024 (వాయిస్ టుడే) : మంచిర్యాల్ జిల్లా బెల్లంపల్లి పెద్దనపల్లి పంచాయతీ కార్యదర్శిగా అనేక సేవలుఅందించిన పంచాయతీ కార్యదర్శి కొంక నాగరాజు కీ ఏఎన్ఎం పద్మ లను మాజీ సర్పంచ్ వేముల కృష్ణ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యాలయంలో ఘన సన్మానం కార్యక్రమం ఏర్పాటు చేసి వారు గ్రామానికి చేసిన సేవలు, అభివృద్ధికి ఆయన అందించిన సహకారం మరువలేనిదని మాజీ సర్పంచ్ వేముల కృష్ణ అన్నారు. కాసిపేట మండలంలోని పెద్దనపల్లి పంచాయతీ కార్యదర్శి కొంక నాగరాజు బదిలీపై హాజీపూర్ వెళ్తున్న ఆయనకు సన్మాన కార్యక్రమం చేపట్టారు ముందుగా గ్రామస్థులతో కలసి పూలమాలతో కలసి ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో నూతన కార్యదర్శి, క్రాంతి, మాజీ జడ్పీటిసి చంద్రయ్య,ఉప సర్పంచ్ సోమని మైసక్క , మాజీ ఎంపీటీసీ రాంచందర్, మాజీ వార్డు సభ్యులు కొత్త రమేష్,పంబాల తిరుపతి, కంచర్ల పద్మ, గ్రామస్తులు పాల్గొన్నారు.

